# శేనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 182 | ఆదివారం 15 జూన్ 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, WARANGAL,HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్న వారికి

శేనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలో సంప్రదించగలరు.

97051 46268 77805 51339
98491 98098




## జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

3

నేటి నుంచి మూడ్రోజులపాటు విదేశీ పర్యటన



## డబ్ల్యూటీసీ విజేత సౌతాఫ్రికా

* 27ఏండ్ల కల సాకారం
* ఐదు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపు

స్పోర్ట్స్ పేజీలో..





# అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

## హైటెక్స్‌లో సినీ సందడి

తరలివచ్చిన తెలుగు తారా లోకం

అల్లు అర్జున్, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత

గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన

సీఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్

తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

పదేళ్ల తరవాత మళ్లీ సినీ సంబరం

సినిమా పేజీలో..

- ఉత్తమ నటుడు: అల్లు అర్జున్
- ఉత్తమ నటి: నివేదా థామస్ (35 చిన్న కథ కాదు)
- ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్
- ప్రథమ ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
- ద్వితీయ ఉత్తమ చిత్రం: పొట్టేల్
- తృతీయ ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్
- ఉత్తమ బాలల చిత్రం: 35 చిన్న కథ కాదు
- ఉత్తమ ప్రజాదరణ చిత్రం: ఆయ్: మేం ఫ్రెండ్సండీ
- ఉత్తమ సహాయ నటుడు: ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
- ఉత్తమ సహాయ నటి: శరణ్య (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
- ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ సిసిరోలియో (రజాకార్)

# అహ్మదాబాద్ ఘటనపై హైలెవల్ కమిటీ

వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు

బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు

భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం

కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ,జూన్14 :** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన మిగతా 2వ పేజీలో..

## విమాన ప్రమాదాలపై అలర్ట్.

అంతర్గత ఆడిటింగ్‌లు.. ప్రత్యేక తనిఖీలు

ఎయిరిండియా బోర్డు నిర్ణయం

2

# వరుసగా రెండోరోజూ ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్

జలుబు తదితర కారణాలతో వైద్య పరీక్షలు



**హైదరాబాద్,జూన్14 :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్న కెసిఆర్ ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, మిగతా 2వ పేజీలో..

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం

కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపీలు ఏం చేస్తున్నారు

నిలదీసిన మాజీమంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్,జూన్14 :** గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరిబనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ మిగతా 2వ పేజీలో..



# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

కృష్ణాజలాల వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం

పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బీఆర్ఎస్ పాలకులు

బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం

హరీశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జూన్14 :** నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఏపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని మిగతా 2వ పేజీలో..

# బీఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే రేవంత్ సీఎంగా ఉంటేనే మేలు:కవిత



**హైదరాబాద్,జూన్14 :** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఒక ఉద్యోగి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి ముందు ఆయన ఉద్యోగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆమె మీడియాతో చిట్ చాట్ సందర్భంగా, రేవంత్ రెడ్డికి పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ దొరక్కట్లేదని తెలియజేశారు. బిఆర్ఎస్ మళ్లీ గెలవాలంటే రేవంత్ రెడ్డి సిఎంగా కొనసాగాలని చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి తరపున పోరాటం చేశామని, ఈ నెల 17న మెదక్ లో బిసి రిజర్వేషన్లపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ధర్నాలు, రైల్ రోకోలు, అవసరమైతే బంద్ కు పిలుపు ఇస్తామని, మిగతా 2వ పేజీలో..

## 42%బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

2

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

3

## కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

దానికోసం డబ్బులు వృథా చేయొద్దు

అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు కేబినెట్ అంటున్నారు

విమర్శలు గుప్పించిన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

2

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు

2

## నూనె శ్రీధర్ కేసులో కూపీ లాగుతున్న ఏసీబీ

ఉన్నతాధికారి ఆదేశాలను బేఖాతర్ చేసినట్లు గుర్తింపు

2

# అహ్మదాబాద్ ఘటనపై హైలెవల్ కమిటీ

మొదటి పేజీ తరువాయి

ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదు గురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ వేసినట్లు తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు పౌర విమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది.సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు

# బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

మొదటి పేజీ తరువాయి

ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటి పారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగకముందే గోదావరిబనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్టానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

## బీఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే రేవంత్ సీఎంగా ఉంటేనే మేలు: కవిత

మొదటి పేజీ తరువాయి

ఎవరూ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని సూచించారు. నరేంద్రమోడీని కలిసిన సిఎం రేవంత్ రెడ్డి బిసి బిల్లు గురించి కనీసం అడగలేదని, బిజెపికి కూడా బిసిలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వం దెబ్బతీసేలా పాఠ్యపుస్తకాలు మారుస్తున్నారని, కుమురంభీమ్ చిత్రపటం తొలగించి సైబర్ టవర్స్ ఫొటో ముద్రించారని కవిత మండిపడ్డారు.

# నీట్ యూజీ ఫలితాల్లో సత్తాచాటిన తెలుగు విద్యార్థులు

**హైదరాబాద్,జూన్14 :**

ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గత నెల నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్ యూజీ) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శనివారం విడుదల చేసింది. అంతకు ముందు ఫైనల్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) శనివారం ఉదయం విడుదల చేసింది. ఆ తర్వాత కొన్ని గంటలకే తుది ఫలితాలను ఎన్టీఏ రిలీజ్ చేసింది. అభ్యర్థులకు మెయిల్స్ ద్వారా స్కోర్ కార్డులు అందుతున్నట్లు తెలుస్తోంది. నీట్ యూజీ 2025 పరీక్ష రాసిన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://neet.nta.nic.in/ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని ఎన్టీఏ వెల్లడించింది. ఈ ఫలితాల్లో రాజస్థాన్‌కు చెందిన మహేశ్ కుమార్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఉత్కర్ష్ అవదియా రెండో ర్యాంకు, మహారాష్ట్రకు చెందిన క్రిషాంగ్ జోషి మూడో ర్యాంక్, ఢిల్లీఎన్సీటీకి చెందిన మృణాల్ కిషోర్ ఝా నాలుగో ర్యాంక్, అవికా అగర్వాల్ ఐదో ర్యాంక్ సాధించారు. ఇక ఈ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు టాప్ 100లో పలు ర్యాంకులను సాధించారు. జీవన్ సాయి కుమార్ 18వ ర్యాంక్, షణ్ముఖ నిషికాంత్ అక్షింతల 37వ ర్యాంక్, ఎం వరుణ్ 46వ ర్యాంక్, వై షణ్ముఖ్ 48వ ర్యాంక్, విదిశా మాజీ 95వ ర్యాంకులను కైవసం చేసుకున్నారు.ఏపీకి చెందిన కార్తీక్ రామ్ కిరిటి 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంక్, దేశిన సూర్య చరణ్ 59వ ర్యాంక్, పి. అవినాశ్ 64వ ర్యాంక్, వై. సమీర్ కుమార్ 70వ ర్యాంక్, టి. శివమణిది 92వ ర్యాంక్ సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో 33 ప్రభుత్వ మెడికల్, రెండు డీమ్డ్, 29 ప్రైవేట్ మెడికల్ కాలేజీలున్నాయి. వీటిలో మొత్తంగా 8,515 ఎంబీబీఎస్ సీట్లున్నట్లు సమాచారం. గత నెల మే 4వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ పరీక్షకు 20.8 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. 5,400కు పైగా కేంద్రాల్లో పటిష్ఠ భద్రత మధ్య ఈ పరీక్షను నిర్వహించారు. విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ నీట్ యూజీ పరీక్ష జరిగింది. ఈ సారి నీట్ యూజీ పరీక్షకు హాజరయ్యే వారి సంఖ్య తగ్గింది. నిరుడు జాతీయంగా 23 లక్షలకు పైగా అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా, ఈ సారి 20 లక్షల మంది మాత్రమే రాశారు. ఈ సారి తెలంగాణ రాష్ట్రం నుంచి 72,507 మంది అభ్యర్థులు నీట్ యూజీ పరీక్షను రాశారు. నీట్ యూజీ 2025 ఫలితాలు విడుదలైన నేపథ్యంలో మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ త్వరలోనే 15 శాతం ఆల్ ఇండియా కోటా సీట్లకు కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనుంది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లను నింపనున్నారు. మిగిలిన 85 శాతం రాష్ట్ర కోటా సీట్లకు ఆయా రాష్ట్రాలు కౌన్సిలింగ్ నిర్వహించనున్నాయి. నీట్ యూజీ క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ తమ రాష్ట్రాలకు సంబంధించి కౌన్సిలింగ్ తేదీలపై దృష్టి సరింపవలసి ఉంది.

# జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

మొదటి పేజీ తరువాయి



ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరిబనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ.. రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.



# మధ్యప్రదేశ్ ఎన్‌కౌంటర్

*** నలుగురు మావోల మృతి**

**భోపాల్,జూన్14 :**

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడిరచారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టుకోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా ఆడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

# కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

*** దానికోసం డబ్బులు వృథా చేయొద్దు**
*** అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు కేబినెట్ అంటున్నారు**
*** విమర్శలు గుప్పించిన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని**

**హన్మకొండ,జూన్14 :**



ప్రజాధనాన్ని ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, దాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. కూనంనేని మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరానికి అన్నీ తానే అన్న మాజీ సిఎం కెసిఆర్ ఇప్పుడు సంబంధం లేదంటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లు ఇవ్వలేదని, ఎల్లంపల్లి ద్వారానే పంటలకు నీళ్లు అందుతున్నాయని తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు. కేందప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా కేంద్రం భయపడుతోందని, మృతదేహాన్ని అప్పగించకపోవడం దారుణమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. తాజాగాకూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిరదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో.. తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

# నూనె శ్రీధర్ కేసులో కూపీ లాగుతున్న ఏసీబీ

*** ఉన్నతాధికారి ఆదేశాలను బేఖాతర్ చేసినట్లు గుర్తింపు**

**హైదరాబాద్,జూన్14 :**

అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన కాళేశ్వరం ఎస్ఈసీ నూనె శ్రీధర్ వ్యవహారంలో సంచలన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నూనె శ్రీధర్ వ్యవహారంలో మరి కొంతమంది ఇరిగేషన్ అధికారుల పాత్ర ఉన్నట్టుగా ఏసీబీ దర్యాప్తులో బయటపడిరది. 2024 జూన్ 27న నూనె శ్రీధర్‌ను ఇరిగేషన్ చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఆదేశించారు. అయితే ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాలను కూడా నూనె శ్రీధర్ పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌ఫర్ అయినప్పటికీ కూడా ఏడాది పాటు చొప్పదండిలోనే ఈఈగా శ్రీధర్ పని చేస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది. ఈఎన్‌సీ అనిల్ ఆదేశాల మేరకే శ్రీధర్ అక్కడే పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూనె శ్రీధర్‌కు ఈఎన్‌సీ అనిల్‌కు ఉన్న సంబంధాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. ఇరిగేషన్ చీఫ్‌గా ఉండి ప్రిన్సిపాల్ సెక్రటరీ చేసిన ట్రాన్స్‌ఫర్‌ను కూడా ఆపినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో నూనె శ్రీధర్‌ను కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. అలాగే ఈఎన్‌సీ అనిల్ పాత్ర పైనా ఏసీబీ విచారణ జరిపే అవకాశం ఉంది. అక్రమాస్తుల కేసులో నూనె శ్రీధర్‌ను ఏసీబీ అరెస్ట్ చేయగా.. ఆయన చంచల్ గూడ జైలులో ఉన్నారు. శ్రీధర్‌కు సంబంధించిన అంశాలపై ఏసీబీ అధికారులు చాలా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఎవరెవరితో సత్సంబంధాలు ఉన్నాయి, ఇరిగేషన్ శాఖ అధికారులతో నూనె శ్రీధర్‌కు ఉన్న సంబంధాలు ఏంటి.. ఇతనికి ఎవరైనా సహకారం అందించారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సమయంలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల శ్రీధర్‌కు సంబంధించి సుమారు 20 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సమయంలో కీలకమైన పత్రాలు, ఆస్తుల చిట్టాను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంతో గ్రాండ్‌గా శ్రీధర్ తన కుమారుడి వివాహం జరిపించారు. హైదరాబాద్‌లో హల్దీ, సంగీత్ ఫంక్షన్లు నిర్వహించగా.. థాయిలాండ్‌లో వివాహం జరిపించారు. ఇందుకోసం శ్రీధర్ కోట్లు కుమ్మరించినట్లు తెలుస్తోంది. అయితే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌కు ఇంత భారీ మొత్తంలో ఆస్తులు, ఆదాయం ఎలా సమకూరింది అనే అంశాలపై ఏసీబీ దృష్టి సారించింది.

# శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ

*** 19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు**

**న్యూఢిల్లీ,జూన్14 :**

ఇండియన్ ఆస్ట్రోనాట్ గ్రూపు కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 19వ తేదీన ఆయన అంతరిక్ష ప్రయాణం చేయనున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. అక్కడే 14 రోజుల పాటు ఉండనున్నారు. ఈ రాకెట్ గత నెలలోనే అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉండిరది. అయితే, పలు కారణాల వల్ల ఐదుసార్లు ప్రయాణం వాయిదా పడిరది. అన్ని అవరోధాలను దాటుకుని మరికొన్ని రోజుల్లో ఫాల్కన్ 9 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఫాల్కన్ 9 అంతరిక్ష ప్రయాణంపై ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'ఫాల్కన్ 9లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజ్ సమస్య ఉందని గుర్తించాము. దాన్ని సరిచేశాము. జూన్ 19వ తేదీన ఫాల్కన్ అంతరిక్షంలోకి వెళ్లనుంది' అని పేర్కొంది. త్వరలో ఫాల్కన్ 9 రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళుతున్న శుభాన్షు శుక్లాకు నాసా మాజీ ఆస్ట్రోనాట్ 64 ఏళ్ల డాక్టర్ విట్సన్ సాకారం అందిస్తున్నారు. డాక్టర్ విట్సన్‌కు 650 రోజులు అంతరిక్షంలో ఉన్న అనుభవం ఉంది. ఆమె శుభాన్షుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఒక వేళ శుభాన్షు విజయవంతంగా అంతరిక్షంలోకి వెళితే.. ఆయన పేరిట రికార్డు నెలకొననుంది. భారతదేశం నుంచి అంతరిక్ష ప్రయాణం చేసిన రెండో వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. 1984లో మొదటి సారి భారత్‌కు చెందిన రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు

# విమాన ప్రమాదాలపై అలర్ట్

*** అంతర్గత ఆడిటింగ్‌లు.. ప్రత్యేక తనిఖీలు**
*** ఎయిరిండియా బోర్డు నిర్ణయం**

**న్యూఢిల్లీ,జూన్14 :**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. తమ అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి.

విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండీషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా ఛైర్మన్, సీఈవో సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారిని సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా.. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ171 విమానం ఇటీవల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే.. ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్14 :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 1516 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 1617 తేదీల్లో కెనడాలోని జీ7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడిరచింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 1516 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 1617 తేదీల్లో జరిగే జీ7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

# వరుసగా రెండోరోజూ ఏఐజీ ఆస్పత్రికి కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

తదితరులు ఉన్నారు. శుక్రవారం కూడా ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న కెసిఆర్ మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు నందీనగర్ నివాసంలో కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు. అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటున్నారు. అందుబాటులో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా తనకు జలుబు ఉందని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్‌కు చెప్పారు. ఓపెన్ కోర్టులో విచారణ వద్దని కేసీఆర్ కోరగా.. ఆయన వినతిని పరిగణలోకి తీసుకున్న కమిషన్ చైర్మన్ బహిరంగ విచారణను రద్దు చేశారు. ఇండోర్‌లోనే కేసీఆర్‌ను కమిషన్ ముఖాముఖిగా విచారించింది. ఇక అప్పటి నుంచి కూడా అనారోగ్యంతో కేసీఆర్ బాధపడు తున్నారు. ఈ క్రమంలో వైద్యపరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్ వెళ్లారు.

# తెలంగాణలో స్థానిక సందడి

## మంత్రుల ప్రకటనలతో నేతల అలర్ట్.. గ్రామాల్లో ఊపందుకోనున్న రాజకీయ వేడి

**హైదరాబాద్,జూన్ 14 :** తెలంగాణలో స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలంటూ మంత్రులు అడపాదడపా ప్రకటనలు చేస్తున్నారు. గెలిచేది తామేనని కూడా ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో జూన్, జూలై మధ్య ఎన్నికలకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలను నిర్వహించేలా లోలోపల వేగంగా పావులు కదుపుతున్నాయని అనుకోవచ్చు. ఇటీవల మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క తదితరులు వరుస ప్రకటనలు చేస్తున్నారు. అలాగే రెవెన్యూ సదస్సుల పేరుతో మంత్రులు జిల్లాల పర్యటనలు చేసేస్తున్నారు. ఇదంతా ఓ రకంగా ప్రజల్లో తమ బలాన్ని మరింత పెంచుకునేలాచేసే యత్నమని గుర్తించాలి. ఈ క్రమంలో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంటోంది. కొన్ని రోజులుగా రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేకున్నా ఖాళీగా కూర్చునే ఆలోచనలో లేరు. పార్టీలన్నీ ఏదో ఓ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళుతున్నాయి. నిత్యం ప్రజల్లోనే ఉంటున్నాయి. నేతలంతా ఏదో ఒక కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ కూడా నిత్యం కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళుతోంది. ఇలా జిల్లాలో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ దీనిని బాగా ఉపయోగించుకుంటోంది. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టిస్తోంది. తెలంగాణ సస్యశ్యామలం కావడమే గాకుండా బంగారు తునకగా మారిందన్న ప్రచారంతో నేతలు, అధినేతలు తరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు కూడా పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నేరుగా ఓటరు వద్దకు వెళ్లుతున్నాయి. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రజల మధ్య ఉంటూ తమ గెలుపునకు వ్యూహ రచన చేస్తున్నారు. ప్రతిపక్ష ఆశావహులు సైతం గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో పల్లెల్లో స్థానిక ఉన్నికల హడావిడి కనిపిస్తోంది. నిత్యం ఎదో ఒక పార్టీ నేత, ఏదో ఒక కార్యక్రమం పేరిట ప్రజల వద్దకు వస్తున్నారు. తమ తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికి ఎన్నికల ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు తమ దూకుడును పెంచుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హడావిడి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ప్రజా ప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. విమర్శలు చేస్తున్నారు. మంత్రులు రెవెన్యూ సదస్సులు ఇతర కార్యక్రమాల్లో భాగంగా ఊరూవాడ చుట్టేస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇతర ప్రజాప్రతినిధులు ప్రజలతో భాగస్వామ్యమై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇకపోతే విపక్ష బిఆర్ఎస్ గతంలో కెసిఆర్ సర్కార్ చేపట్టిన పథకాలను వివరించడం, లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాధీ ముబారక్, సీఎం సహాయ నిధి వంటి పథకాలు అటకెక్కాయని విమర్శలు చేసస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పదకొండేళ్ల పాలనపై బీజేపీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. స్థానిక నేతలు నియోజకవర్గాల పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన అందిస్తోందని విమర్శిస్తూనే కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. మొత్తంగా అన్ని పార్టీలు ఇప్పుడు ప్రజల్లో ఉంటున్నాయి. తమ ఘనతను చాటుతున్నాయి. తామే బెటర్ అని చెప్పుకుంటున్నాయి.



## విదేశాల పర్యటనకు మోదీ

### జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని

### నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన

**న్యూఢిల్లీ,జూన్14 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు దైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.



## ఉగ్రమూకలకు ఎదురొడ్డి ప్రాణార్పణం

### మరణించిన ఆదిల్ షా భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

**శ్రీనగర్,జూన్ 14 :** జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన పహల్గాం ఉగ్రవాద దాడి ఉదంతంలో ఎదురొడ్డి నిలిచిన ధీరుడి ఆత్మకు శాంతి కలిగే సంఘటన ఇది. పహల్గాంలో ఉగ్రవాదుల చేతిలో చిక్కుకున్న పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో స్థానికుడైన సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా మరణించిన సంగతి తెలిసిందే. అతని కుటుంబ సభ్యులను జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఇవాళ కలుసుకున్నారు. దివంగత హుస్సేన్ షా భార్య గుల్నాజ్ అఖ్తర్‌కు ప్రభుత్వ ఉద్యోగమిస్తూ దానికి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు భారత సర్కారుకు ధన్యవాదాలు తెలిపారు. కాశ్మీర్ లోని ఒక పేద కుటుంబంలో జన్మించి, ఇంటర్ చదివిన ఆదిల్.. అమర్‌నాథ్ యాత్ర సమయంలో పహల్గాంకు వచ్చే పర్యాటకుల కోసం పోనీ గైడ్‌గా పనిచేసేవాడు. యాత్రికుల్ని గుర్రంపై తీసుకెళ్లి వాళ్లకి అక్కడి ప్రదేశాలు చూపిస్తూ, వాటి గురించి వివరించేవాడు. ప్రతీ రోజులానే ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రమూక పర్యాటకులపై కాల్పులు జరుపుతోంది. దీంతో ఆదిల్ ఎంతో ధైర్య సాహసాలతో ఉగ్రవాదుల నుండి తుపాకీని లాక్కొని పర్యాటకుల్ని రక్షించడానికి తన వంతు ప్రయత్నం చేశాడు. దీంతో ఉగ్రమూక ఆదిల్‌ని గన్‌తో కాల్చి పొట్టన బెట్టుకున్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గాంలో ఐదుగురు సభ్యుల ఉగ్రమూక, అక్కడి మైదానంలో విహరిస్తున్న పర్యాటకులపై కాల్పులు జరిపి 26 మందిని పొట్టనబెట్టు-కున్న సంగతి తెలిసిందే. ఈ మారణహోమానికి ఆదిల్ అహ్మద్ థోకర్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహించినట్టు- గుర్తించారు. ఇతడు పాకిస్తాన్ లో శిక్షణ తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చి ఇతర ఉగ్రవాదులతో సమన్వయం చేసుకుని, పర్యాటకులపై దాడికి పాల్పడ్డట్టు- సమాచారం. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దాదాపు100 మంది ఉగ్రవాదుల్ని మట్టుపెట్టడం, తర్వాత ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగాయి.

## ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులతో ఉద్రిక్తత

### క్షిపణి దాడులు ఆపకుంటే టెహ్రాన్‌ను ధ్వంసం చేస్తామన్న ఇజ్రాయిల్

**టెహ్రాన్,జూన్ 14 :** ఇజ్రాయెల్,ఇరాన్ పరస్పర దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. ఇరాన్ క్షిపణి దాడుల క్రమంలో శనివారం ఇజ్రాయెల్ రక్షణ్ మంత్రి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ పై క్షిపణి దాడులు ఆపకపోతే టెహ్రాన్ నగరాన్ని మొత్తం కాల్చి బూడిద చేస్తామని హెచ్చరించారు. జూన్ 13న ఇరాన్ అణు , సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సీనియర్ కమాండర్లు అణుశాస్త్రవేత్తలతో సహా 78 మంది మృతిచెందారు. ప్రతీకారంగా ఇరాన్.. ఇజ్రాయెల్ భూభూగంలో డ్రోన్లు, 150 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. జెరూసలేం, టెల్ అవీవ్, రిషాన్ లెజియాన్, రామత్ గాన్ లలో భారీ విధ్వంసం జరిగింది. ముగ్గురు ఇజ్రాయెలీలు చనిపోగా.. డజన్లకొద్ది పౌరులు గాయపడ్డారు. దాడులు, ప్రతీకార దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను మరింత పెంచేలా కనిపిస్తోంది. ఇరాన్ పై ఇజ్రాయెల్ మరిన్ని దాడులు చేస్తామని హెచ్చరిస్తోంది. మరోవైపు ఇరాన్ క్షిపణి దాడులను అడ్డుకోవడంలో సాయం చేస్తే యూఎస్, యూకే , ఫ్రాన్స్ స్థావరాలు లక్ష్యంగా దాడులు చేస్తామని ఇరాన్ బెదిరించింది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత.. ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగితే ప్రాంతీయ సంఘర్షణకు దారి తీసే ప్రమాదం ఉన్నందున ఇజ్రాయెల్‌కు యూఎస్ సైనిక మద్దతునుపెంచింది. అమెరికన్ వైమానిక రక్షణ వ్యవస్థలు ఇరానియన్ క్షిపణులను అడ్డుకోవడంలో సాయ పడ్డాయని అమెరికన్ రక్షణ అధికారి చెప్పడం ప్రత్యక్షంగా అమెరికా జోక్యాన్ని ఇరాన్ తప్పుపడుతోంది. క్షిపణి దాడులను అడ్డుకుంటే అమెరికా సైనిక స్థావరాలపైకూడా దాడులు తప్పవని హెచ్చరించింది. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలను తగ్గించాలని పిలుపులు వస్తున్నప్పటికీ రెండు వైపులా వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. దీంతో రెండు దేశాలు మరింత సైనిక చర్యకు పాల్పడే అవకాశం గంట గంటకూ పెరుగుతోంది.

## అయోధ్యలో రామదర్బార్ దర్శనం

### భక్తులకు అనుమతించిన ట్రస్ట్



**అయోధ్య,జూన్ 14 :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం మొదటి అంతస్తులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం తొలిసారిగా భక్తుల సందర్శనకు అనుమతిస్తున్నారు. శనివారం నుంచి భక్తులను రామ దర్బార్ సందర్శనకు అనుమతించాలని ట్రస్ట్ నిర్ణయం తీసుకుంది. దీంతో శనివారం సాయంత్రం 5-7, 7-9 గంటల మధ్య రెండు స్లాట్లలో రామ దర్బార్‌ను సందర్శించేందుకు పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించాలని నిర్ణయించిట్టు శ్రీ రామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు సభ్యులు అనిల్ మిశ్రా తెలిపారు. రామదర్బార్ ప్రతిష్ఠాపన జూన్ 5వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 1.25 నుంచి 1.40 గంటల మధ్య అభిజిత్ ముహూర్తంలో జరిగింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రాముడు, సీత, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, హనుమంతుడితో కూడిని రామదర్బార్ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. వీటితోపాటు-ఆలయ ప్రాంగణంలో మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రాణప్రతిష్ఠ జరిగింది. రామ్‌లల్లా దర్శనం తరహాలోనే రామదర్బార్ దర్శనానికీ పాసులు జారీ చేస్తున్నామని అనిల్ మిశ్రా తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒక స్లాట్ ఉంటుందని, ఒక్కో స్లాట్‌కు 300 పాసులు జారీ చేస్తామని చెప్పారు. ఉదయం 7-9, 9-11, మధ్యాహ్నం 1-3, 3-5, సాయంత్రం 5-7, 7-9 వరకూ దర్శనం స్లాట్‌లు ఉంటాయని చెప్పారు.

## ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్14 :** ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిసస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో..ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునామాకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అనుమతిస్తోంది. వివాహం కావడం.. ఉన్నత చదువులు, తదితర కారణాల వల్ల కొందరు వేర్వేరు ప్రదేశాలకు మారుతూంటారు. అలాంటి వారికి ఇది ఉపయుక్తంగా ఉండనుంది. మరోవైపు ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయ్యి ఉంటుందో వారు కూడా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని గతంలో ఉడయ్ సూచించిన సంగతి తెలిసిందే.

## నైతరుతి మందగమనంతో వర్షాలు ఆలస్యం

### రైతన్నన్నను కుంగదీస్తున్న వర్షాభావం.. తొలకరి ఆలస్యంతో రైతుల్లో ఆందోళన



**హైదరాబాద్,జూన్ 14 :** ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం ఉందా లేక వానాకాలమేనా అన్నట్లుగా ఉంది. రుతుపవనాలు వచ్చి పక్షం రోజులు దాటినా పూర్తిస్థాయిలో వర్షాలు కురియడం లేదు. వర్షాలు ముఖం చాటేయడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలకరి రాక ఆలస్యం కావడంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. దీంతో ఆ రైతుల్లో ఆందోళన తీవ్రం అవుతోంది. గత వారంరోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే మండుటెండలు, వడగాల్పులు చూస్తుంటే మరో వారం దాకా తొలకరి చిలకరించే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే నైరుతి తొందరగా వచ్చింది. అయినా సకాలంలో వర్ష్షాలు కరియడం లేదు. దీంతో సాగు భూములకు నీరు లేక నెర్రెలు బారుతున్నాయి. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. వర్షాలు లేకపోవడం వల్ల మొలిచిన మొక్కలు ఒక పక్క ఎండుతుండగా, మరో పక్క సాగు భూములు నెర్రులు పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. కనీసం ఒక్క చినుకైనా గట్టిగా కురియకపోతే విత్తులు మురిగిపోవడం ఖాయంగా కనినిస్తోంది.మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. ఓ వైపు వ్యవసాయాధి కారులు హెచ్చరిస్తున్నా వినలేదు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్న తరుణంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు ఆందోళనతో చూస్తున్నారు. ఇక మొలచిన మొక్కలను బతికించుకొనేందుకు రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. వర్షాధారంపైనే ఆధారపడిన రైతులు అష్టకష్టాలు పడుతన్నారు. ఖరీఫ్ ప్రారంభంలోనే అన్నదాతలకు కష్టాలు వెంటాడుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. ఈసారి వర్షాలు ఆలస్యం కావడంతో ఎప్పుడు పడతాయోనని వాపోతున్నారు. నైరుతి రుతుపవనాలు మే నెలాఖరుకే రాష్ట్రాన్ని తాకాయి. రెండు రోజుల్లో తెలంగాణలోని మరికొన్ని జిల్లాలకు, ఆ తర్వాతి రెండు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరిస్తాయని వెల్లడించింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## లక్కీ నంబరే కొంపముంచిందా?

### రెండుసార్లు టిక్కెట్ క్యాన్సిల్ చేసుకున్న రూపాని

**అహ్మదాబాద్,జూన్14 :** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ ప్రయాణానికి సంబంధించి మరో విషయం వెలుగులోకి వచ్చింది. లండన్‌లో ఉన్న తన భార్య, కుమార్తెను కలిసేందుకు వెళ్తున్న రూపాణీ.. అంతకుముందు రెండుసార్లు వెళ్లేందుకు సిద్ధమై టికెట్ రద్దు చేసుకున్నట్లు తెలిసింది. చివరకు మూడోసారి బయలుదేరినప్పటికీ గమ్యాన్ని చేరకముందే విమాన ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు ఆయన లక్కీ నంబర్‌గా భావించే '1206' సంఖ్య కలిగిన తేదీనే ఆయనకు చివరి ప్రయాణం అయ్యింది. రూపాణీ వ్యక్తిగత వాహనాలన్నీ అదే నంబరుతో ఉన్నట్లు సమాచారం. అయితే ఆ లక్కీ నెంబరే గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ప్రాణం తీసిందనే ఓ చర్చ అయితే ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్ రూపానీ లక్కీ నెంబర్ 1206. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా.. ఈ నెంబరే తన అధికారిక వాహనానికి పెట్టుకున్నారు. అలాగే ఆయన సొంత వాహనాలు.. కారు, స్కూటర్‌లకు సైతం ఇదే నెంబర్ వచ్చేలా ఆయన చూసుకున్నారు. అయితే ఆయన.. తన లండన్ ప్రయాణాన్ని సైతం లక్కీ నెంబర్ వచ్చేలా చూసుకున్నారు. కానీ తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలిచినట్లుగా.. ఆ రోజు ప్రయాణమే ఆయనకు చివరి ప్రయాణం కావడం గమనార్హం. ఈ లక్కీ నెంబర్ రోజు తన ప్రయాణాన్ని ఆయన వరుసగా రెండు సార్లు టికెట్ బుక్ చేసుకుని మరీ రద్దు చేసుకున్నారు. మాజీ సీఎం విజయ్ రూపానీ కుమార్తె లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తోంది. ఈ నేపథ్యంలో విజయ్ రూపానీ భార్య ఇప్పటికే లండన్‌లో కుమార్తె వద్ద ఉన్నారు. దీంతో కుమార్తె వద్ద కొన్ని రోజులు ఉండి.. తిరుగు ప్రయాణంలో భార్యను తన తీసుకు రావాలని మాజీ సీఎం విజయ్ రూపానీ భావించారు. అందులో భాగంగా తొలుత లండన్ వెళ్లేందుకు మే 19వ తేదీన ఆయన విమాన టికెట్ బుక్ చేసుకున్నారు. ఆ తర్వాత దీనిని రద్దు చేసుకున్నారు. అనంతరం జూన్ 5వ తేదీన లండన్ వెళ్లాలని ఆయన భావించారు. కానీ ఆ టికెట్‌ను సైతం ఆయన రద్దు చేసుకున్నారు. చివరగా తన లక్కీ నెంబర్ కలిసేలా జూన్ 12వ తేదీన ఆయన లండన్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఎయిర్ ఇండియా విమానంలో 12డీ నెంబర్ సీటును ఆయన ప్రత్యేకంగా బుక్ చేసుకున్నారు. ఆ క్రమంలో ఈ ప్రయాణంలో తన లక్కీ నెంబర్‌గా భావించిన రోజే ఆయన మరణించారు. జూన్ 12వ తేదీ 1.38 గంటలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కొన్ని నిమాషాలకే కుప్ప కూలి మంటల్లో దగ్ధమైంది. అందులో రూపానీ కూడా ఉన్నారు.

## వేములవాడలో మౌలిక వసతులు కల్పిస్తాం

- విప్ ఆది శ్రీనివాస్



**శెనార్తి మీడియా, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని 5, 6, 9, 10వ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం. గత పదేళ్లలో నిర్లక్ష్యం పాలైన పనులను పునఃప్రారంభించాం. ఇప్పటికే నాంపల్లిలో మహిళా సంఘ భవనం, కమ్యూనిటీ హాల్ కు నిధులు మంజూరు చేశాం. పట్టణ రోడ్డు వెడల్పు కోసం రూ.47 కోట్లు కేటాయించాం. శుక్రవారం నష్టపరిహారం కింద 40 మందికి చెక్కులు పంపిణీ చేశాం" అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇచ్చిన ఆయన – "ఇళ్లు రానివారు ఆందోళన చెందవద్దు. తదుపరి విడతలో ఇళ్ల మంజూరు ఖాయం. రేషన్ కార్డుల విషయంలో పేద, ధనిక తేడా లేకుండా అందరికీ సన్నం బియ్యం అందిస్తున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజీ కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారంగా మార్చిన శ్రీ చైతన్య

- నిబంధనలు పాటించకపోతే దాడులు చేస్తాం




**శెనార్తి మీడియా, తిమ్మాపూర్**

శ్రీ చైతన్య పాఠశాలలు నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయని, వెంటనే నియంత్రించకపోతే ఆ పాఠశాలలపై దాడులకు దిగుతామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు. శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల పుస్తక స్టోర్ ఎదుట ఏఐఎస్ఎఫ్ నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పుస్తకాలను అధిక ధరలకు అమ్ముతున్నారనే ఆరోపణలపై స్టోర్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ – "పాఠశాల పేరుతో తమ స్టోర్లలోనే అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు బెదిరింపులకు పాల్పడుతున్నారు. 'టెక్నో' పేరుతో ప్రచారం చేస్తూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఒక్క రూపాయి అధికంగా వసూలు చేసినా ఊరుకోం. నిబంధనలు పాటించకపోతే భౌతిక దాడులు తప్పవు" అని హెచ్చరించారు. విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్యకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, కార్యనిర్వాహ కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నూనావత్ శ్రీనివాస్, సందీప్ రెడ్డి, జ్ఞానేశ్వర్, పవన్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి కట్కూరి శ్రీనివాస్ .. విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో చేరిక



**శెనార్తి మీడియా, వేములవాడ**

వేములవాడ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నేత కట్కూరి శ్రీనివాస్ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో శనివారం ఈ చేరిక జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమానికి కేంద్రంగా మారుతున్న కాంగ్రెస్ పాలన తనను ఆకట్టుకుందని, ఇకపై ఆ పార్టీ వేదికగా ప్రజల కోసం పని చేస్తానని కట్కూరి శ్రీనివాస్ వెల్లడించారు. ఆయన వెంట సుమారు 200 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ చేరికతో వేములవాడ పట్టణ రాజకీయాల్లో కదలిక మొదలైనట్టు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పార్టీ బలోపేతానికి ఇది తోడ్పడుతుందనివి స్థానిక నేతల అభిప్రాయాలు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజ్యం, డైరెక్టర్లు ధైత్ కుమార్, కృష్ణ, నాగరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నేతలు బింగి మహేష్, గూడూరి మధు, పాత సత్యలక్ష్మి, తోట లహరి, ఫిర్ మహ్మద్, భాశెట్టి రవీందర్, పులి రాంబాబు, పుల్కమ్ రాజు, కొమురయ్య, ఇప్పపుల అజయ్, మైలారం రాము, ఎర్ర శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తరహా హైడ్రా చర్యలు మానకొండూర్ లో షురూ

- "ఎమ్మెల్యే ఆన్ వీల్స్" తో అక్రమాలపై సత్వర స్పందన
- కొత్తపల్లిలో ఆక్రమిత రోడ్డును తొలగించిన అధికారులు

**శెనార్తి మీడియా, మానకొండూర్**



మానకొండూర్ నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడే వారి పాలిట మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సింహస్వప్నంగా మారుతున్నారు. హైదరాబాద్ నగరంలో చేపడుతున్న హైడ్రా చర్యలను మానకొండూర్ లో అమలు చేయడం ప్రారంభమైంది."ఎమ్మెల్యే ఆన్ వీల్స్" కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి పొందిన ఫిర్యాదులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, తాజాగా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో జరిగిన అక్రమ భూకబ్జాలపై దృష్టి సారించారు.

**అక్రమణ రోడ్డును పునరుద్ధరించిన అధికారులు**

కొత్తపల్లిలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా ప్లాట్ల మధ్య రోడ్డు కోసం ప్రభుత్వ భూమిని మరియు రోడ్డును ఆక్రమించిన ఘటనపై గ్రామస్థులు "ఎమ్మెల్యే ఆన్ వీల్స్" ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో, అధికారులు సర్వే చేపట్టి తగిన చర్యలు ప్రారంభించారు.కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నోటీసులు జారీచేసి, అభ్యంతరాల కోసం గడువు నిర్దేశించిన అధికారులు, ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో రెవిన్యూ సిబ్బంది, ఎంపీడీవో, ఎంపీవో, సీఐ, ఎస్ఐ సమక్షంలో అక్రమంగా వేసిన రోడ్డును తొలగిస్తూ . ఊరి ప్రయోజనాల కోణంలో పాత నక్సా త్రోవను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

**అధికారుల ముందు తోకముడిచిన దోపిడీదారులు**

కార్యాచరణ సమయంలో ఆక్రమణకు పాల్పడిన తాజా మాజీ ప్రజాప్రతినిధి స్వల్పంగా హంగామా చేయగా, అధికారులు చట్టపరమైన చర్యలు తప్పవని గట్టి హెచ్చరికలు జారీ చేయడంతో వెంటనే వెనక్కు తగ్గారు. ఈ చర్యలపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

**అక్రమార్కులకు హైడ్రా తప్పకుండా వర్తిస్తుంది : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి"**

రియల్ ఎస్టేట్ పేరుతో రాజకీయ ముసుగులో భూకబ్జాలు చేసే వారిని ఉపేక్షించబోము" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "ప్లాట్ల పేరుతో ప్రభుత్వ భూములను, పేదల స్థలాలను ఆక్రమించే వారిపై హైదరాబాద్ తరహా హైడ్రా చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు."ఇది ప్రారంభం మాత్రమే, మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా ఇలాంటి అక్రమాలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలి. ఊరి అభివృద్ధిని దెబ్బతీసే చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించము. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న రోడ్డుపై త్వరలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి, భవిష్యత్తులో ఎవ్వరూ ఇలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా చర్యలు తీసుకుంటాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# విశ్వ గురువుగా భారత్‌ను నిలబెట్టిన మోదీ

- తిప్పర్తి నికేష్
- బీజేపీ ఆధ్వర్యంలో గన్నేరువరం మండలంలో సంకల్ప సభ

**శెనార్తి మీడియా, గన్నేరువరం**




సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలన విజయవంతంగా సాగుతోందని బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ దిశా దశను మార్చిన ఘనత మోదీదేనని, గ్లోబల్ లీడర్‌గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. 'మోదీ ప్రభుత్వం – 11 ఏళ్ల సంకల్ప సాకారం' పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం గన్నేరువరం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్ మాట్లాడుతూ – "వాగ్దానాలను కార్యాచరణగా మార్చిన ప్రధాని మోదీ, సంక్షేమం నుండి సంరక్షణ వరకు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్‌తో దేశ సత్తా ఏంటో ప్రపంచానికి స్పష్టమైంది," అని అన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అన్నదాతలకు అండగా, నారీశక్తికి పట్టం కడుతూ, యువతకు అవకాశాలు కల్పిస్తూ, రక్షణ రంగం నుండి అంతరిక్ష పరిశోధన వరకు భారతం ముందుకు పోతుందని వివరించారు. విద్యా ఆరోగ్య రంగాల్లో కీలక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత మోదీదేనని కొనియాడారు. ప్రజల ఆశీర్వాదంతో వరుసగా మూడోసారి బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని, అదే ఊపుతో త్వరలో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని స్థాపిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని, అబద్ధపు హామీలతో మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. ఇక బీఆర్ఎస్ అవుట్‌డేటెడ్ పార్టీగా మారిందని విమర్శించారు. ఈ రెండు పార్టీలపై ప్రజలకు నమ్మకం లేకపోవడంతో బీజేపీ వైపు మొగ్గుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, సొల్లు అజయ్ వర్మ, పుల్లెల్ల రాము, విలాసారం రామచంద్రం, అటకం రామచంద్రం, బండి తిరుపతి, అనంతరెడ్డి, చెక్కిళ్ల చంద్రయ్య, విలాసారం రాజమల్లు, దొగ్గలి జగన్, బుర్ర చంద్రశేఖర్ గౌడ్, జగన్, గట్టు కిషన్, స్వామిరెడ్డి, జాలి శ్రీనివాస్ రెడ్డి, నరసింహ స్వామి, పకిడి మహేందర్, గాదే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంతన్నారు..ఇంతన్నారు..రోడ్డు పనులు మధ్యలో వదిలేశారు



- గుండ్లపల్లి–పొత్తూరు డబుల్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి
- బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్
- రాజీవ్ రహదారిపై నిరసన

**శెనార్తి మీడియా, గన్నేరువరం**

గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని బీజేపీ మండల శాఖ డిమాండ్ చేసింది. మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజీవ్ రహదారిని ముట్టడిస్తూ నిరసన చేపట్టారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ శంకుస్థాపన చేసి రోడ్డుపనుల శ్రేయస్సు తమదేనంటూ ప్రచారం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే తంతు తిప్పుతుండటమేనని బీజేపీ నాయకులు విమర్శించారు. అయితే ఇప్పటివరకు కేవలం చారానా పనులకే పరిమితమై, రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే నిర్వాకాన్ని సహించబోమని, రోడ్డు పనులు వెంటనే పునఃప్రారంభించకపోతే గన్నేరువరం మండల ప్రజలతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కవ్వంపల్లి ప్రాంత ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రసమయి ఎదుర్కొన్న పరిస్థితి అధికార పార్టీకి కూడా తప్పదని హెచ్చరించారు.

# మానేరు రివర్ ఫ్రంట్ అవినీతిపై విజిలెన్స్ విచారణ జరపాలి

- చాడ వెంకటరెడ్డి

**శెనార్తి మీడియా, కరీంనగర్**



మానేరు రివర్ ఫ్రంట్, తీగల వంతెన నిర్మాణాల్లో భారీగా అవినీతి జరిగిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ సీపీఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ బృందం మానేరు ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. "500 కోట్ల నిధులతో చేపట్టిన ఈ పర్యాటక ప్రాజెక్టు పనుల్లో 200 కోట్ల నిధులు నిర్లక్ష్యంగా ఖర్చు చేసి, నాణ్యత లేకుండా నిర్మాణాలు చేపట్టారు. చెక్‌డ్యాములు వర్షాలకు కొట్టుకుపోవడం, వంతెనపై విద్యుత్ దీపాలు పని చేయకపోవడం దానికి నిదర్శనం," అన్నారు. ఆనాటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తన అనుచరులైన వారిని కాంట్రాక్టర్లుగా పెట్టి అవినీతి పాల్పడ్డారని ఆరోపించారు. అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పనులకు శంకుస్థాపన చేసినా, పనులు నేడు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ప్రస్తుతం జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జిపై సమీక్ష జరిపి, దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఐ ఆందోళన ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నేత మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ – "ప్రజాధనం లూటీ చేసిన వారికి క్రిమినల్ కేసులు నమోదు చేసి, నష్టం రికవరీ చేయాలి," అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కిన్నెర మల్లవ్వ, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, బుచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణిని అభినందించిన మంత్రి పొన్నం



**శెనార్తి మీడియా, బెజ్జంకి**

చైనాలో జరగనున్న ఆసియా కప్ ఉమెన్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ కోసం భారత జట్టులో ఎంపికైన చెపుర్వ ప్రవళికను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రవళికను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ తరపున జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించనున్న ప్రవళిక విజయపథంలో కొనసాగాలని ఆకాంక్షించారు. జూన్ 20 నుంచి శ్రీనగర్‌లో నిర్వహించనున్న శిక్షణా శిబిరంలో ప్రవళిక పాల్గొననుంది.

## వృద్ధురాలికి రక్తదానం...

- ప్రాణాలు కాపాడిన సదానందం

**శెనార్తి మీడియా, చిగురుమామిడి**



అత్యవసర పరిస్థితుల్లో వృద్ధురాలికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన చిగురుమామిడి మండలంలో చోటుచేసుకుంది. సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన కాదం సత్యమ్మ (80) అనారోగ్యంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న ఆమెకు అత్యవసరంగా రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న చిన్న మూల్కనూర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, ఫోటోగ్రాఫర్ బరిగెల సదానందం – స్నేహితుడి అభ్యర్థనపై స్పందించి శనివారం ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం రోజే రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ ఈ సేవా యజ్ఞంలో భాగమవాలని సదానందం పేర్కొన్నారు. సదానందం చేసిన ఈ నిస్వార్థ సేవను మండల ప్రజలు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు.

## పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణకు బెస్ట్ మోటివేటర్ అవార్డు



**శెనార్తి మీడియా, రామగుండం**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణకు బెస్ట్ మోటివేటర్ అవార్డు అందజేశారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించి, రక్తదాతలను ప్రోత్సహించడంలో ఆయన అందించిన సేవలను గుర్తించి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నివేదిక ఆధారంగా ఈ అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాద్ లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఏసీపీ కృష్ణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# మంచిర్యాలలో మెడికల్ మాఫియా దౌర్జన్యం

- నిబంధనల్ని తుంగలో తొక్కిన మెడికల్ షాపులు..
- అధిక ధరకు జనరిక్ మందుల విక్రయం..
- సర్టిఫికెట్ ఒకరిది, షాపు మరొకరి పేరు...
- డ్రగ్ ఇన్ స్పెక్టర్ల 'మామూలు' దందా..



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

మంచిర్యాల జిల్లాలో మెడికల్ షాపుల ఆగడాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్ని మండలాల్లో పుట్టగొడుగుల్లా పెరుగుతున్న ఈ షాపులు నిబంధనల్ని తుంగలో తొక్కుతూ జన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యంగా పక్కనపెడుతున్నాయి. విద్యార్హతలతో సంబంధం లేకుండా గుమస్తాలతో షాపులు నడుపుతూ, జనరిక్ మందులను అధిక ధరకు విక్రయించి ప్రజల దోపిడీకి పాల్పడుతున్నారు. ఒకరి ఫార్మసీ సర్టిఫికెట్ మీద మరొకరు షాపులు నడిపించడం సాధారణంగా మారిపోయింది. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే అధిక లాభాలు వచ్చే ఔషధాలను విక్రయిస్తూ, గ్రామీణ ప్రజలను మోసగిస్తున్నారు. తక్షణమే అధికారుల జోక్యం తీసుకొని మెడికల్ మాఫియా ఆగడాలను అడ్డుకోవాలని, మండల ప్రజలు అధికారులను నిద్రలేపుతున్నారు. జిల్లాలోని ప్రతి షాపు నిబంధనల అమలు తప్పనిసరి చేయాలని ఆవాజి పెంచుతున్నారు.

**డ్రగ్ ఇన్ స్పెక్టర్లపై ఆరోపణలు...**

డ్రగ్ ఇన్ స్పెక్టర్లు యూనియన్ చెప్పిన ప్రకారం నడుస్తూ, 'మామూలు' పేరుతో లాభాల పొందుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నియంత్రణ విభాగం సడలింపు కారణంగా మెడికల్ షాపుల మాఫియా విచ్చలవిడిగా సాగుతోంది.

**మెడికల్ షాపుల దందా: నిబంధనల తుంగతూపి..**

మండలంలోని మెడికల్ షాపులు నిబంధనలను గాలికి వదిలేసి వ్యాపారం చేస్తున్నాయి. కష్టమర్లకు జనరిక్ మందులను అధిక ధరకు విక్రయిస్తూ, బ్రాండెడ్ మందుల పేరుతో మోసానికి పాల్పడుతున్నారు. మందుల విక్రయానికి వైద్యుల ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి అయినప్పటికీ, మెడికల్ షాపుల యాజమానులు ఈ నిబంధనను ఉల్లంఘిస్తున్నారు. ప్రతి షాపులో ఫార్మసిస్టు డ్రెస్ కోడ్ పాటించాలి, ప్రత్యేక మందులను ఫ్రీజ్ లో భద్రపరచాలి, వినియోగదారులకు బిల్లులు అందించాలి వంటి నియమాలు పాటించడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా 50 నుంచి 60 మెడికల్ షాపులు ఉండగా, యాజమానుల నుంచి యూనియన్ నేతలు నెలకు రూ.8000 నుంచి రూ.10,000 వరకు వసూలు చేస్తున్నారని సమాచారం. డ్రగ్ ఇన్ స్పెక్టర్లను తమ పట్టులో పెట్టుకొని యాజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. మెడికల్ దుకాణాల నియంత్రణ కోసం అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


**నిషేధిత మందులతో అడ్డగోలుగా షాపుల నిర్వాహణ.**

మెడికల్ షాపులు నిబంధనలకు వ్యతిరేకంగా నిషేధిత ఔషధాల విక్రయాలకు అడ్డాగా మారాయి. ట్రామాడాల్, హైడ్రోక్లోరైడ్, ఆల్ఫజోలం, క్లోనాజిపం వంటి మందులతో పాటు సిలినాఫిల్ సిట్రేట్, గర్భ నిరోధక మాత్రలను కొందరు షాపుల యాజమానులు నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అక్రమ చర్యలతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అధికారుల సడలింపు వల్ల ఈ దందా పెరుగుతోందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్యశాఖ జోక్యం చేసుకుని మెడికల్ మాఫియాను నిలువరించాలని వారు కోరుతున్నారు.

## అనుమతులు ఒకచోట.. తరగతులు మరోచోట

- కళాశాలలో సౌకర్యాల లేక నష్టపోతున్న విద్యార్థులు..

**శెనార్తి మీడియా, మంచిర్యాల**




మంచిర్యాల జిల్లా లక్షెట్టి పేట మున్సిపాలిటీలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నది. ఒక భవనానికి అనుమతులు తీసుకుని మరోచోట తరగతులు నిర్వహిస్తున్నది. తరచూ కళాశాల భవనం మార్చడం, కనీస సౌకర్యాల్లేకుండా తరగతులు నడపడం అనాదిగా జరుగుతున్నదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటి భవనాలను తాత్కాలిక కళాశాలగా మార్చి విద్యార్థులకు తీవ్ర అసౌకర్యాలు కలిగిస్తున్నదని, అధికారుల వద్ద ఫిర్యాదులు చేసినా స్పందన లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు ఒకచోట ఉండగానే తరగతులు మరోచోట నడపడం, నిబంధనలు పాటించకుండానే అధిక ఫీజులు వసూలు చేయడం పరిపాటిగా మారిందనే స విమర్శలు వస్తున్నాయి. భవన మార్పుల పేరుతో విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారంపై తక్షణం విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వినిపిస్తున్నది. .

## పెయింటింగ్ పోటీలు



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా కళాశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల నిరోధక దినోత్సవ కార్యక్రమాన్నీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాలలో పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి అనూష, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పత్తి సునీత, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జ్యోతి, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి



**శెనార్తి మీడియా, ఆదిలాబాద్**

మండలం లాల్ టేకిడి గల గురుకుల జూనియర్ కళాశాలకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా ఉట్నూర్ విద్యుత్ శాఖ అధికారులకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరచు ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండడంతో కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. విద్యుత్ లేకపోవడంతో నీళ్ళు రాక స్నానం చేయలేని పరిస్థితి ఏర్పడింది. రాత్రి సమయంలో విద్యుత్ లేకపోవడం విష పురుగులు తిరగడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. కావున విద్యుత్ సమస్య ఏర్పడకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొళ సత్తన్న, సాజిద్, జాడి వెంకటేష్, జయ చంద్ర, అన్వేష్, సూర్య కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ దందాలను సహించేది లేదు...

- నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా...
- మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి

**శెనార్తి మీడియా, మంచిర్యాల**



అక్రమ దందాలను ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి జైపూర్ మండలం ఇందారం, రసూల్ పల్లి, జైపూర్, భీమారం, చెన్నూరులలో కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు. డీజే సప్పుళ్లు, బ్యాండ్, డ్యాన్సులతో, భారీ గజమాలతో మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన అందించడమే నా కర్తవ్యమన్నారు. నియోజక వర్గంలో ఇప్పటి వరకు ఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి చేశానని, ఇకముందు ఇదే కొనసాగుతుందన్నారు. అవకతవకలు లేకుండా, అక్రమాలు లేకుండా అభివృధి చేస్తానని, మీరు కోరిన విధంగానే ఇసుక దందా బంద్ చేయించి చూపానన్నారు. అందుకే నాకు మైనింగ్ మంత్రిగా ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం ఇసుక క్వారీలు నిర్వహించేల చూస్తానన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం ప్రతీ గ్రామానికి రూ. 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, రూ. 500లకే గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తానని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యపైన దృష్టి పెట్టి సోమనపల్లిలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. జైపూర్, భీమారం మీదుగా చెన్నూర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్కే-7 గనిపై కేరళ ఎలక్ట్రిసిటీ అధికారుల పర్యటన




**శెనార్తి మీడియా, మంచిర్యాల**

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో శనివారం ఆర్కే-7 గనిని కేరళ ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారుల బృందం సందర్శించింది. ఈ బృందానికి చీఫ్ ఇంజనీర్ రాజన్ నేతృత్వం వహించారు. వారిని ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్, గని మేనేజర్ తిరుపతి స్వాగతం పలికారు.అనంతరం గనిలోకి ప్రవేశించిన బృందం అక్కడి వాతావరణ పరిస్థితులు, బొగ్గు తవ్వే విధానాలు, ఉద్యోగుల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. గనిలో రక్షణ ప్రమాణాలు కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎస్డిఎల్ యంత్రాల ద్వారా ఉత్పత్తిని మెరుగుపరుస్తున్న విధానాలను ఆర్కే-7 అధికారులు వివరించారు.ఆర్కే-7 ఏజెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, బొగ్గు ఉత్పత్తి, ఉద్యోగుల భద్రత, పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్, గని మేనేజర్ తిరుపతి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఇంజనీర్ రాజా రవి చరణ్, రక్షణ అధికారి సంతోష్ రావు, కేరళ ఎలక్ట్రిసిటీ బోర్డ్ సభ్యులు వీ. లత, కే. అనిత పాల్గొన్నారు.

## మంచిర్యాలలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**శెనార్తి మీడియా, మంచిర్యాల**




ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రక్త నిధి కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 55 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందించారు. రెడ్ క్రాస్ జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్‌తో కలిసి రక్తదాతలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ ఏ. భాస్కర్ మాట్లాడుతూ... రెడ్ క్రాస్ సంస్థ సేవలను కొనియాడారు. జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్ మాట్లాడుతూ, రక్త నిల్వలు తక్కువగా ఉన్న నేపథ్యంలో, జిల్లాలో మరిన్ని స్వచ్ఛంద సంస్థలు రక్తదాన శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శరత్ బాబు జన్మదినం సందర్భంగా తమ మిత్ర బృందంతో కలిసి రక్తదానం చేశారు. వారిని రెడ్ క్రాస్ సభ్యులు ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, ఏఎస్ఐ జి. నందయ్య, రెడ్ క్రాస్ సొసైటి కోశాధికారి కె. సత్యపాల్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, యెడ్ల కిషన్, డాక్టర్ ప్రియాంక సక్సేనా, డాక్టర్ స్పందన పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా డైట్ తో ఆరోగ్య ప్రయోజనం..




**శెనార్తి మీడియా, మంచిర్యాల**

అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం కాసిపేట పీహెచ్సీలో యోగ డైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాసిపేట పిహెచ్ సి డా. శ్రీవిద్య మాట్లాడారు. నిత్యం యోగ చేయడం వల్ల కలిగే ఉపయోగాలతో పాటు, యోగ డైట్ పాటించడం వల్ల ప్రయోజనం అపూర్వమన్నారు. యోగ డైట్ వల్ల శారీరక మానసికంగా ఆరోగ్యాన్నిపొందవచ్చు అన్నారు. సాత్విక ఆహారం తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు. యోగ డైట్ ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. యోగ డైట్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డా: శ్రీవిద్య,ఫార్మసిస్ట్ లు, పిహెచ్ సి సిబ్బంది,యోగ ఇన్స్ట్రక్టర్ నాగార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మహిళ-శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫఖాన్ తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 25జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్ లైన్ లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 18లోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రక్తదాతల సేవలకుగాను అవార్డులతో గౌరవం

- మంచిర్యాల రక్త నిధి సెంటర్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు
- అత్యధిక రక్తసేకరణలో రామగుండం, దేవాపూర్ విజయం



**శెనార్తి మీడియా, మంచిర్యాల**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జూన్ 14న రాజ్ భవన్ సంస్కృతి హాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతల సేవలను ప్రశంసించారు. మంచిర్యాల జిల్లా రక్తదాన శిబిరాల విభాగంలో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నది. ప్రభుత్వ రంగంలో అత్యధిక రక్త సేకరణ కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్, ప్రైవేట్ రంగంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ దేవాపూర్ అవార్డులకు ఎంపికయ్యాయి.మంచిర్యాల రక్త నిధి సెంటర్ తెలంగాణ రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచి విశేష కీర్తిని సాధించింది. ఈ ఘనతను గుర్తించి అవార్డును రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి, శరత్ కుమార్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్, జనరల్ సెక్రటరీ శ్రీరాములు, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరాలను మరింత ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు తెలిపారు.

# మధ్యప్రదేశ్ లో ఎన్‌కౌంటర్

## నలుగురు మావోల మృతి

**భోపాల్,జూన్ 14 :** మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టు-కోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా ఆడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు- కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

# ఏపీలో డీఎస్సీ పరీక్షలు వాయిదా

**జూలై 1,2 తేదీలకు మార్పు**

**అమరావతి,జూన్14 :** ఆంధ్రప్రదేశ్ లో ఈ నెల 20,21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షలు వాయిదా పడ్డాయి.జులై 1,2 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహిస్తామని డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్నేషనల్ యోగా ను ఘనంగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. జూన్ 21న విశాఖలో జరిగే యోగా కార్యక్రమానికి ప్రధాని మోదీ రానున్నారు.
సాగర తీరంలో సుమారు 5 లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు చర్యలు చేపట్టారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలపెట్టడంతో అధికారులందరూ ఆ కార్యక్రమంలో ఉంటారు. . ట్రాన్స్‌పోర్ట్ కూడా తక్కువ అందుబాటు-లో ఉంటు-ంది. అలాంటి సందర్భంలో పరీక్షలు పెడితే అభ్యర్థులు ఇబ్బంది పడతారని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. యోగా డే సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని వారి రాకపోకలకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షల తేదీలు మార్చినట్లు- తెలిపారు. ఈ అభ్యర్థులకు జులై 1, 2 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తామని, దీనికి సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలు మార్చిన హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచుతామని కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అభ్యర్డులు మార్చిన హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని దాని ప్రకారం పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు.

# సిఎంపై ఫిర్యాదు చేస్తే చర్యలు ఉండవా

## బిఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,జూన్14 :** తెలంగాణ ప్రభుత్వంతో పాటు రాష్ట్ర పోలీసుల తీరుపై బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫార్ములా ఈ కేసులో సీఎం రేవంత్ రెడ్డి వల్ల రాష్ట్రానికి రావాల్సిన వేలాది కోట్ల రూపాయాల ఆదాయానికి గండి పడిందని నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. కానీ ఇంత వరకు సీఎంపై ఎఫ్‌ఐఆర్ నమోదు కాలేదు. కనీసం పోలీసులు ఫిర్యాదుదారునైన తనను విచారించకుండానే కేసు క్లోజ్ చేశారని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. సీఎం లేదా హోంమంత్రి మీద కేసు పెట్టకూడదని బీఎన్‌ఎస్‌ఎస్ చట్టంలో ఎక్కడైనా ఉందా? అని ఆర్‌ఎస్పీ ప్రశ్నించారు. ఉల్టా.. చేయని నేరానికి, ఫార్ములా వ్యవహారంలో ఒక తుఫైల్ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి కేటీ-ఆర్‌కు నోటీ-సుల మీద నోటీసులు పంపుతున్నారు. ఎక్కడ పడితే అక్కడ ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం? సీఎంకు ఒక రూల్.. సామాన్యులకు మరో రూలా..? అని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు

# కాళేశ్వరం ముందు అంతా కాకమ్మ కబుర్లు

## అంచనాలు పెంచడంపై కమిషన్ నిజాలు రాబట్టాలి

## మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్,జూన్14 :** కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తప్పించుకోవడానికే ఇలా కాకమ్మ కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బహిరంగ విచారణ వద్దని అనడంలోనే అసలు ఉద్దేశం తెలుస్తోందన్నారు. బండారం బయట పడుతుందని అలా అడిగారని చెప్పారు. అప్పటి సీఎం కేసీఆర్ తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని దుయ్యబట్టారు. కాళేశ్వరం బ్యారేజీలు కుంగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్ లొకేషన్‌ను రాజకీయ కారణాలతోనే మార్చారు. అంచనాలు పెంచడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమాధానాలు రాబట్టాలన్నారు. గత ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం

శ్రీకాకుళం,జూన్14 : డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలకు పాల్పడిన ముఠాను శ్రీకాకుళం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ వివేకానంద కేసు వివరాలను వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ చేశామని శ్రీకాకుళానికి చెందిన ఓ లేడీ డాక్టర్ నుంచి రూ.13.50లక్షలు దోచుకున్నారని డీఎస్పీ చెప్పారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నట్టు- తెలిపారు. నిందితులంతా కేరళ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. డిజిటల్ అరెస్ట్ అనే పక్రియ పోలీసుశాఖలో ఉండదన్నారు. ప్రజలు ఇలాంటి సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.




# నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

## వేగంగా పనులు పూర్తి చేయాలన్న హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, జూన్14 :** నగరంలోని నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నాలాల్లో ఎక్కడా ఆటంకా లు లేకుండా చూడాలని, నాలా ఆక్రమణలుంటే తొలగించాలన్నారు. శుక్రవారం చింతల్‌బస్తీ మీదుగా సాగే బుల్కాపూర్ నాలా విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. చింతలబస్తీలో మూడ్రోజుల క్రితం తొలగించిన నాలా ఆక్రమణల కింద భారీగా పేరుకుపోయిన పూడికను తొలగించాలన్నారు. శంకర్ పల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి వచ్చే నాలా మియాఖాన్ గడ్డ, జన్వాడ, ఖానాపూర్, కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, రాయదుర్గం, ఓయూకాలనీ, షేక్ పేట, బీజేఆర్ నగర్, మహాత్మాగాంధీ నగర్, హఖీమ్సా విరాట్‌నగర్, బృందావన్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం మిలటరీ ఏరియా, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12, చింతలబస్తీ, తుమ్మలబస్తీ, ఖైరతాబాద్ మీదుగా హుస్సేన్ సాగర్‌కు వరదనీరును తీసుకువస్తుంది. చింతల్ బస్తీలో ఇటీవల హైడ్రా అధికారులు నాలాల కబ్జాలను తొలగించే సమయంలో ధ్వంసమైన వాటర్ బోర్డు మెయిన్ పైప్ లైన్ ను అధికారులు రిపేర్లు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ పనులను ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. హైడ్రా నాలా ఆక్రమణ తొలగింపు సందర్భంగా బంజారాహిల్స్ సంప్ ఔట్‌లెట్ నుంచి మసాబ్ ట్యాంక్, ఏసీ గార్డ్స్ కు మంచినీటిని సరాఫరా చేసే 300 ఎంఎం డయా పైప్‌లైన్ దెబ్బతిన్నది. స్పందించిన అధికారులు రిపేర్లు పూర్తి చేసి సరఫరా పునరుద్ధరించారు. అంతకు ముందు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు.



# ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

## త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు

**హైదరాబాద్, జూన్ 14 :** తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్త-ర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ-సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

# చేవెళ్లలో ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు

## కూల్చేసిన రెవెన్యూ సిబ్బంది

గ్రేటర్ హైదరాబాద్ లో ఓ వైపు హైడ్రా,మరో వైపు రెవెన్యూ,జీహెచ్‌ఎంసీ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన కట్టడాలను రెవెన్యూ అధికారులు నేలమట్టం చేస్తున్నారు. కొన్ని చోట్ల పర్మిషన్ లేకుండా ఇష్టారాజ్యంగా భవనాలు,బిల్డింగ్ లు కడుతున్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. షాబాద్ మండల పరిధిలో హైతాబాద్ గ్రామం రెవెన్యూలోని సర్వే నెంబర్ 8 లో 42 ఎకరాల ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను తొలగించారు. షాబాద్ ఎమ్మార్వో, అధికారులు. ఇష్టానుసారంగా హైతాబాద్ లో ఉన్నటువంటి బడా నాయకులు డబ్బుల కోసం వేరే వ్యక్తులకు షాపులు వేసుకొని నెలసరి మామూలు ఇవ్వాలని డిమాండ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం అధికారులకు తెలియడంతో అధికారులు ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలను జేసీబీ సాయంతో తొలగించారు. ఇలాంటివి జరగకుండా అక్రమ నిర్మాణాలను అరికట్టాలని గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరారు. నాలాలు ఆక్రమించి, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా వెలిసిన నిర్మాణాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, హైడ్రా వీటిపైనే ఫోకస్ పెట్టింది. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది.



# వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరుడి రథోత్సవం

**తిరుపతి,జూన్14 :** తిరుపతి అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9.00 గంటలకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు.
ఉదయం 7 - 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి రథారోహణం, నిర్వహించారు. 09.00 - 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు. సాయంత్రం ఊంజల్ సేవ, అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.ఆదివారం ఉదయం పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి ఏడుగంటలకు ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియ నున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ- ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయాలి


## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ

**భీమవరం,జూన్14 :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో ప్రజలు రోజూ యోగాసనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగాంధ్రలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కూడా పాల్గొని యోగాసనాలు చేస్తున్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఆమిరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే యోగాంధ్ర కార్యక్రమం ఏపీ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నెలరోజుల పాటు యోగా శిక్షణ నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21న వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. భారతదేశంలోనే యోగా అంటే ఆంధప్రదేశ్ గుర్తొచ్చేలాగా యోగాంధ్ర 2025ని విజయవంతం చేయాలని డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని యోగాసనాలు వేశారు. ఇదిలావుంటే ఈనెల జూన్ 21న విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ యోగా డేలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవ వివరాలను ఇప్పటికే కేంద్ర ఆయూష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ వెల్లడించారు. 45 నిమిషాల పాటు యోగా కార్యక్రమం ఉంటుందని.. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగే యోగా కార్యక్రమాలు లైవ్ ప్రసారం జరుగుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# పొదిలి రాళ్లదాడి కేసు

## మరో 15మంది అరెస్ట్

**ఒంగోలు,జూన్14 :** ప్రకాశం జిల్లా పొదిలిలో ఈనెల 11న మాజీ సీఎం జగన్ పర్యటనలో మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి జరిగిన కేసులో మరో 15మందిని అరెస్ట్ చేశారు. రోడ్డు పక్కన నిరసన తెలిపిన మహిళలపై రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. ఈ కేసులో ఇప్పటికే 9మందిని అరెస్టు చేయగా.. తాజాగా మరో 15 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. మరి కొందరు పరారీలో ఉన్నట్టు చెప్పారు. జగన్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి పొందడంతో పాటు-, కార్యక్రమాన్ని నిర్వహించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల అనుమతి ప్రకారం కార్యక్రమం నిర్వహించలేదని, బారికేడ్లు తొలగించుకొని కార్యకర్తుల చొచ్చుకెళ్లడం, ర్యాలీలో క్రమశిక్షణ పాటించకపోవడం తదితర కారణాలు చూపుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాధానం చెప్పాలని బూచేపల్లికి శుక్రవారం నోటీ-సులు జారీ చేశారు. కానీ, ఆయన సమాధానమివ్వలేదు. బూచేపల్లి అందుబాటు-లో లేకపోవడంతో పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను దృష్టిలో పెట్టు-కొని బూచేపల్లి ప్రకటన విడుదల చేశారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. తన పిల్లలను చూసేందుకు హైదరాబాద్ వెళ్లానని, పోలీసుల వద్దకు వచ్చి వివరణ ఇస్తానని పేర్కొన్నారు.





# కావ్యతో పెళ్లి వార్తల పుకార్లు ఖండించిన అనిరుధ్ రవిచందర్

చెన్నై,జూన్14 : కావ్యా మారన్‌తో పెళ్లి అంటూ వస్తున్న పుకార్లను సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఖండించారు. ఇలాంటి వార్తలను ప్రచారం చేసే ముందు ఆలోచించాలని అన్నారు. అలాగే ఈ పుకార్లకు వెంటనే ముగింపు పలకాలని అన్నారు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సీఈవోగా వ్యవహరిస్తున్న కావ్యా మారన్‌తో అనిరుధ్ కొంతకాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని కోలీవుడ్ మీడియాలో వార్తలు రావడం హాట్‌టాపిక్ అయింది. సామాజిక మాధ్యమాల్లోనూ చర్చ జరిగింది. వీటిపై అనిరుధ్ స్పందించారు. 'పెళ్లా..? రూమర్స్ ప్రచారం ఆపండి' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆ వార్తలను ఖండించారు. కావ్య.. సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్ కుమార్తె. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో మైదానంలో తనదైన హావభావాలతో పాపులర్ అయ్యారు. కళానిధి మారన్ నిర్మించిన 'జైలర్', 'బీస్ట్', 'రాయన్' తదితర చిత్రాలకు అనిరుధ్ సంగీతం అందించారు.




# డబ్ల్యూటీసీ విజేతగా సౌతాఫ్రికా..

## 27 ఏళ్ల కల సాకారం.. 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపు..

దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. శనివారం సౌతాఫ్రికా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దక్షిణాఫ్రికా జట్టు క్రికెట్ ఏ ఫార్మాట్‌లోనైనా మొదటిసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇది మాత్రమే కాదు, సౌతాఫ్రికా జట్టు 27 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది.లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు భోజన విరామానికి ముందే దక్షిణాఫ్రికా 5 వికెట్లకు 282 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐడెన్ మార్క్రామ్ 136 పరుగులు చేయగా, టెంబా బావుమా 66 పరుగుల ఇన్నింగ్స్ ఆడారు. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 218 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు 282 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 138 పరుగులు చేసింది. ఇక్కడ కంగారూ జట్టు 74 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. లార్డ్స్‌లో జరిగిన నాల్గవ ఇన్నింగ్స్‌లో, మొత్తం 200ం పరుగుల లక్ష్యాన్ని 4 సార్లు మాత్రమే ఛేదించినట్లు రికార్డులు చెబుతున్నాయి. దీని కారణంగా దక్షిణాఫ్రికాకు విజయం కొంచెం కష్టంగా అనిపించింది. సమస్య ఏమిటంటే, దక్షిణాఫ్రికా దీనికి ముందు 5 సార్లు మాత్రమే టెస్టుల్లో మొత్తం 250ం పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అది కూడా, చివరిసారిగా 2008 సంవత్సరంలో అలా చేసింది. కానీ, ఐడెన్ మార్క్రామ్, టెంబా బావుమా బ్యాటింగ్ చేసిన విధానం తర్వాత, దక్షిణాఫ్రికాకు ఎటువంటి ప్రతికూలతలు ఎదురుకాలేదు. దీంతో విజయానికి మార్గం సులభం అయింది. ఫలితంగా దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా మూడో రోజునే 2 వికెట్లకు 213 పరుగులు చేసింది. దీనిలో టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్ మధ్య మూడో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించింది. అయితే, నాల్గవ రోజు ఆట ప్రారంభమైనప్పుడు ఆ భాగస్వామ్యంలో గణనీయమైన పెరుగుదల కనిపించలేదు. మూడవ రోజు 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన టెంబా బావుమా, నాల్గవ రోజు తన స్కోరుకు మరో పరుగు మాత్రమే జోడించగలిగాడు. పాట్ కమ్మిన్స్ అతన్ని పెవిలియన్ చేర్చాడు. మూడవ వికెట్‌కు బావుమా, మార్క్రామ్ మధ్య మొత్తం 147 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్‌ల భాగస్వామ్యానికి బ్రేకులు పడొచ్చు. కానీ, బ్రేక్ అవ్వడానికి ముందే, వారిద్దరూ తమ పనిని పూర్తి చేశారు. తమ జట్టును విజయ ఢంకా మోగించి WTC టైటిల్‌ను కైవసం చేసుకునే స్థాయికి తీసుకువచ్చారు. మంచి విషయం ఏవి , బావుమా ఔట్ అయిన తర్వాత, మార్క్రామ్ ఒక చివరలో నిలిచి జట్టును విజయానికి దగ్గరగా తీసుకెళ్లాడు. అయితే, మార్క్రామ్ అద్భుతమైన ఇన్నింగ్స్ విజయానికి 6 పరుగుల ముందు ముగిసింది. మార్క్రామ్ 136 పరుగులు చేశాడు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**సంక్షిప్త స్కోర్లు:**

ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 212 ఆలౌట్

సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 138 ఆలౌట్


ఆసీస్ రెండో ఇన్నింగ్స్: 207 ఆలౌట్

సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 83.4 ఓవర్లలో 282/5

రెండు జట్ల ప్లేయింగ్-11

దక్షిణాఫ్రికా: టెంబా బావుమా (కెప్టెన్), ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రామ్, వియాన్ ముల్డర్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్, కైల్ వేరియన్ (వికెట్ కీపర్), మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, లుంగి ఎన్‌గిడి.

ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హాజిల్‌వుడ్.



## మార్క్‌రమ్, బవుమా వల్లే ఓటమి

### ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్

ఎయిడెన్ మార్క్‌రమ్, టెంబా బవుమా అసాధారణ బ్యాటింగ్‌తోనే తాము ఓటమిపాలయ్యామని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా సౌతాఫ్రికాతో శనివారం ముగిసిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ గెలుపుతో సౌతాఫ్రికా 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను అందుకుంది. తమపై పడిన చోకర్స్ ముద్రను ఈ విజయంతో చెరిపేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ప్యాట్ కమిన్స్.. సౌతాఫ్రికా జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ విజయానికి వారు పూర్తి అర్హులని కితాబిచ్చాడు. కొన్ని విషయాల్లో తమ జట్టు విఫలమైందని, మార్క్‌రమ్, బవుమా తమకు అవకాశం ఇవ్వలేదని చెప్పాడు. 'పరిస్థితులు త్వరగా మారుతాయి. కానీ దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్‌లో చాలా వేగంగా పరిస్థితి మా చేయి ధాటిపోయింది. మేం కొన్ని విషయాల్లో మెరుగ్గా రాణించలేదు. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం తర్వాత ప్రత్యర్థిని త్వరగా ఔట్ చేయలేకపోయాం. నాలుగో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా మాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. మా టాప్-7లో కొన్ని సమస్యలు ఉన్నాయి. గత రెండేళ్లుగా మా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. తొలి రెండు రోజులు మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. మేం ప్రతీది ప్రయత్నించాం. నాథన్ లయన్ బాగానే బౌలింగ్ చేశాడు. కానీ అతనికి వికెట్ దక్కలేదు. మార్క్‌రమ్, బవుమా మాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. సౌతాఫ్రికా జట్టు తమ సత్తా ఏంటో చాటి చెప్పింది. ఈ విజయానికి వారు పూర్తి అర్హులు. ఈ మ్యాచ్ అసాంతం వారు పట్టు వదల్లేదు. టెస్ట్ క్రికెట్ అంటే నాకు చాలా ఇష్టం. ఫైనల్‌కు చేరడమే గొప్ప ఘనత. రెండేళ్ల పాటు సాగిన టోర్నీని షూటౌట్ తరహాలో ఒక్క మ్యాచ్‌తోనే ఫలితం తేల్చడం అద్భుతం. ఫలితం మాకు అనుకూలంగా లేదు. కానీ ఇదో గొప్ప వారం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.

## సౌతాఫ్రికాపై కాసుల వర్షం..

ఇంగ్లాండ్‌లోని లార్డ్స్‌లో జరిగిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాను ఓడించింది. ఇది టోర్నమెంట్ మూడవ ఎడిషన్. 2021లో న్యూజిలాండ్, 2023లో ఆస్ట్రేలియా టైటిల్‌ను గెలుచుకున్నాయి. రెండూ ఫైనల్‌లో భారత్‌ను ఓడించాయి. ఈసారి కంగారూ జట్టు టైటిల్‌ను కాపాడుకోవడానికి బరిలో నిలిచింది. కానీ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. మరోవైపు, దక్షిణాఫ్రికా 1998 తర్వాత మొదటిసారి ఐసీసీ ట్రోఫీని గెలుచుకుంది. అంతకుముందు చివరిసారి %×జజ% నాకౌట్ ట్రోఫీని గెలుచుకుంది. విజేతగా నిలిచినందుకు దక్షిణాఫ్రికాకు 3.6 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 30.78 కోట్లు) ఇచ్చారు. రన్నరప్ ఆస్ట్రేలియా 2.16 మిలియన్ డాలర్లతో (సుమారు రూ. 18.56 కోట్లు) సంతృప్తి చెందాల్సి వచ్చింది. భారత్ తొలిసారి ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. ఈసారి 1.44 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 12.13 కోట్లు) అందుకుంది. గత రెండు ఎడిషన్లతో పోలిస్తే 2023-25 ??ఎడిషన్ ప్రైజ్ మనీ భారీగా పెరిగింది. 2021, 2023లో మొత్తం ప్రైజ్ మనీ %వి%3.8 మిలియన్లు (సుమారు రూ. 32.49 కోట్లు). విజేతలు (న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) %వి%1.6 మిలియన్లు (సుమారు రూ. 13.68 కోట్లు), రన్నరప్ (భారతదేశం) రెండు సందర్భాలలోనూ %వి%0.8 మిలియన్లు (సుమారు రూ. 7.6 కోట్లు) అందుకున్నాయి. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ జూన్ 20న ప్రారంభమవుతుంది. శనివారం (జూన్ 14) ఫైనల్ ముగియడంతో కొత్త సీజన్ మొదలుకానుంది. ఈసారి మొదటి సిరీస్ భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతుంది. జూన్ 20 నుంచి 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రెండు జట్లు ఒకదానికొకటి తలపడతాయి.



## 29 ఏళ్ల కంగారుల కంచుకోటను బద్దలు

### లార్డ్స్‌లో ఐడెన్ మార్క్రామ్ అరుదైన రికార్డు




ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌లో సౌతాఫ్రికా బ్యాటర్ ఐడెన్ మార్క్రమ్ సెంచరీ సాధించి, ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. కెప్టెన్ బవుమాతో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడిన మార్క్రమ్ 29 ఏళ్ల కరువును తీర్చేశాడు.ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్‌లో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్‌లో మూడో రోజున అతను ఈ అద్భుతమైన ఫీట్ సాధించాడు. ఇది మార్క్రామ్ టెస్ట్ కెరీర్‌లో ఎనిమిదో సెంచరీ. ఈ సెంచరీ ఇన్నింగ్స్‌లో, అతను టెంబా బావుమాతో కలిసి జట్టును విజయానికి దగ్గరగా తీసుకువచ్చాడు. దీంతో పాటు, అతను అనేక అద్భుతమైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.ఐడెన్ మార్క్రమ్ కంటే ముందు, 1996 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై ఒక బ్యాట్స్‌మన్ సెంచరీ చేశాడు. ఆ సమయంలో శ్రీలంకకు చెందిన అరవింద డి సిల్వా ఈ ఘనత సాధించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా అనేక ఐసీసీ ఈవెంట్లలో ఫైనల్స్ ఆడింది. కానీ, ఒక్క సెంచరీ కూడా నమోదు కాలేదు. ఇప్పుడు 29 సంవత్సరాల తర్వాత, మార్క్రమ్ ఈ కరువును అంతం చేశాడు.లార్డ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన ఐదవ టూరింగ్ బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్. అతని ముందు, ఆస్ట్రేలియాకు చెందిన మైఖేల్ క్లార్క్ చివరిసారిగా 2009లో ఈ ఘనత సాధించాడు. ఈ విధంగా, 19 సంవత్సరాల తర్వాత, టూరింగ్ జట్టుకు చెందిన బ్యాట్స్‌మన్ లార్డ్స్ టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. మార్క్రామ్, క్లార్క్ కాకుండా, వెస్టిండీస్‌కు చెందిన గోర్డాన్ గ్రీనిడ్జ్ (1984), రాయ్ ఫ్రెడరిక్స్ (1976), ఆస్ట్రేలియాకు చెందిన డాన్ బ్రాడ్‌మాన్ (1938), భారతదేశానికి చెందిన అజిత్ అగార్కర్ (2002) కూడా అలాంటి ఘనతను సాధించారు. ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో ఐడెన్ మార్క్రామ్ ఒక్క పరుగులేమీ చేయకుండానే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. లార్డ్స్‌లో ఈ ఘనత సాధించిన నాల్గవ ఓపెనర్ అతను. అతని కంటే ముందు, ఆస్ట్రేలియాకు చెందిన సిడ్నీ బార్న్స్ (1948), వెస్టిండీస్‌కు చెందిన రాయ్ ఫ్రెడరిక్స్ (1976), ఇంగ్లాండ్‌కు చెందిన మైఖేల్ వాఘన్ (2002) ఈ ఘనత సాధించారు. ఈ నలుగురూ మొదటి ఇన్నింగ్స్‌లో సున్నా పరుగులకే ఔటయ్యారు. రెండవ ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించారు.ఐడెన్ మార్క్రమ్ టెస్ట్ మ్యాచ్ నాల్గవ ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా మూడోసారి సెంచరీ చేయడం ద్వారా అద్భుతాలు చేశాడు. దీనితో, అతను హెర్బర్ట్ సట్‌క్లిఫ్, జియోఫ్రీ బాయ్‌కాట్, గోర్డాన్ గ్రీనిడ్జ్, గ్రాహం గూచ్‌లతో సమం అయ్యాడు. ఈ రికార్డు భారతదేశానికి చెందిన సునీల్ గవాస్కర్, దక్షిణాఫ్రికాకు చెందిన గ్రేమ్ స్మిత్ పేరిట ఉంది. వీరంతా నాల్గవ ఇన్నింగ్స్‌లో నాలుగుసార్లు సెంచరీ చేశారు. ఇంగ్లాండ్‌లో ఒకే టెస్ట్‌లో వికెట్ తీసి సెంచరీ చేసిన నాల్గవ దక్షిణాఫ్రికా ఆటగాడు ఐడెన్ మార్క్రామ్. అతని కంటే ముందు, 1935లో బ్రూస్ మిచెల్, 1965లో గ్రేమ్ పొల్లాక్, 1998, 2012లో జాక్వెస్ కాలిస్ ఈ ఘనత సాధించారు. లార్డ్స్‌లో తన సెంచరీతో ఐడెన్ మార్క్రమ్ ఐసీసీ ఫైనల్స్‌లో సెంచరీ చేసిన తొలి దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. 275 కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఛేదించే సమయంలో దక్షిణాఫ్రికా తరపున అతను సెంచరీ చేయడం ఇది మూడోసారి. మొత్తం మీద, ఈ విషయంలో గవాస్కర్, యూనస్ ఖాన్, రికీ పాంటింగ్ మాత్రమే అతని కంటే ముందున్నారు.



## ఆకట్టుకుంటున్న 'కన్నప్ప' ట్రైలర్

మంచు విష్ణు హీరోగా నటిస్తూ, భారీ బడ్జెట్‌తో తీసిన సినిమా 'కన్నప్ప'. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి స్టార్ హీరోలు ఇందులో అతిథి పాత్రలు చేశారు. మోహన్ బాబు, కాజల్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. జూన్ 27న థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్ర ఈవెంట్ తాజాగా కొచ్చిలో నిర్వహించారు. అక్కడే మోహన్ లాల్ చేతుల మీదుగా ఇప్పుడు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు.ట్రైలర్ చూస్తుంటే విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆకట్టుకున్నాయి. ప్రభాస్ స్క్రీన్ పెజెన్స్ కూడా అభిమానులకు నచ్చేలా ఉంది. గతంలో వచ్చిన కంటెంట్‌పై వచ్చింది. ట్రైలర్‌ని మాత్రం ట్రోలింగ్‌కి స్కోప్ లేకుండా బాగానే కట్ చేశారు. అలానే స్టోరీ ఏంటనేది కూడా చూచాయిగా చెప్పేశారు కూడా. సినిమా ఎలా ఉండబోతుందనేది కూడా ట్రైలర్‌తో శాంపిల్ చూపించేశారు. ఓ గూడెంలో నివసించే తిన్నడు (మంచు విష్ణు).. చిన్నప్పటి నుంచి దేవుడిని పెద్దగా నమ్మడు. పెద్దయిన తర్వాత కొన్ని సంఘటనల వల్ల గూడెం నుంచి ఇతడిని వెలివేస్తారు. అదే టైంలో నెమలి (ప్రీతి ముకుందన్)తో ప్రేమలో పడతాడు. తర్వాత శివుడు(అక్షయ్ కుమార్), రుద్ర(ప్రభాస్)ని భూమ్మీదకు పంపిస్తాడు. రుద్ర వల్ల తిన్నడు.. అతిపెద్ద శివభక్తుడు ఎలా అయ్యాడు? ఈ మొత్తం కథలో వాయు లింగం సంగతేంటి అనేదే స్టోరీలా అనిపిస్తుంది.



## మీనాక్షి మేడం ఏంటి ఇలా తయారైంది?

**ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సూపర్ హిట్ దక్కించుకున్న మీనాక్షి చౌదరి కెరీర్‌లో దూసుకు పోతుంది. గత ఏడాది ఈమె నుంచి పలు సినిమాలు వచ్చాయి. వాటిల్లో లక్కీ భాస్కర్ మినహా మరే సినిమాలు అంతగా ఆడలేదు. అందుకే ఈసారి కాస్త జాగ్రత్తగా సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. ఇప్పటికే ఈమె చేస్తున్న సినిమాలను చూస్తే పక్కా హిట్ అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో కామెడీ యాంగిల్‌ను చూపించిన మీనాక్షి చౌదరి ముందు ముందు మరిన్ని గ్లామర్ షో పాత్రలను చేయడంతో పాటు, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంపిక చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు నాగ చైతన్యకు జోడీగా ఒక సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇక నవీన్ పొలిశెట్టి మోస్ట్ అవైటెడ్ ఎంటర్‌టైనర్ అనగనగ ఒక రాజు సినిమా సైతం ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలోనూ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించబోతుంది. ఈ రెండు సినిమాలు కాకుండా మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ ఏడాది మరో రెండు సినిమాలకు కమిట్ కావాలని ఈ అమ్మడు భావిస్తుంది. కానీ రెండు సినిమాలు మాత్రమే ఈ ఏడాదిలో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమాల సంఖ్య పెంచకుండా ఎక్కువ హిట్స్ కొట్టాలని ఈమె కోరుకుంటుంది. మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో ఈ మధ్య చాలా యాక్టివ్‌గా ఉంటుంది. గత ఏడాది నుంచి ఈమె ఫాలోవర్స్ సంఖ్య అత్యధికంగా పెరుగుతూ వస్తుంది. ఇన్‌స్టాలో దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మీనాక్షి చౌదరి వరుసగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా స్టిఫ్‌గా కనిపించిన ఈ అమ్మడు, ఇప్పుడు చాలా సన్నగా కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈమధ్య కాలంలో మీనాక్షి చౌదరి కొంత బరువు తగ్గి ఉంటుందా అనే చర్చకు ఈ ఫోటోలు తెర తీశాయి.**

# అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

**హైదరాబాద్,జూన్14 :**



తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్సలు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది.2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.





## గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన

- **సీఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్**
- **తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..**

గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడిరది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## పదేళ్ల తరవాత మళ్లీ సినీ సంబరం

గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ లోని హైటెక్స్‌లో వేదికగా జరుగుతోన్న ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టె-క్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.









## శ్రీలీల బర్త్ డే స్పెషల్.. సర్‌ప్రైజ్ ఇచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ టీం

టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా ఉన్న శ్రీలీల ప్రేక్షకులకి ఎలాంటి ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలతో తెగ రచ్చ చేస్తుంది. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధమాకా విజయంతో శ్రీలీలకి చాలా ఆఫర్స్ వచ్చాయి. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి.టీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది.ఈ రోజు శ్రీలీల బర్త్ డే కాగా, ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ఉస్తాద్ భగత్ సింగ్ చిత్ర బృందం ఓ స్పెషల్ పోస్టర్ ద్వారా బర్త్‌డే విషెస్ తెలియజేసింది. ఈ పోస్టర్‌లో శ్రీలీల చాలా క్యూట్‌గా కనిపిస్తోంది. చేతిలో కాఫీ కప్ పట్టుకుని నిలుచొని సింపుల్ లుక్‌తో అదరగొడుతుంది. శ్రీలీల లుక్ తన అభిమానులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టగా, ఆయనతో పాటు శ్రీలీల కూడా జాయిన్ అయింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY V. SAMPATH PRINTED AT SHARADHA PRINTERS, SHASTRI ROAD, KARIMNAGAR- 505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,Cell:9391343644
PUBLISHED AT H.NO.2-10-2126, MANKAMMATHOTA, BHAGYANANAR, KKARIMNAGAR, -505002, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE. EDITOR : V SAMPATH. TELTEL/2023/89146, EMAIL :shenarthimedia@gmail.com